క్లుప్తంగా

వేంకటేశ్వరస్వామికి తులసీదళాలతో అలంకరణ



తులసీదళాల అలంకరణలో వేంకటేశ్వరస్వామి

జామి: మండలంలోని భీమసింగి సుగర్ ఫ్యాక్టరీ వద్ద వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు వరప్రసాద్ ఆచార్యుల ఆధ్వర్యంలో స్వామివారిని తులసీదళాలతో అలంక రించారు. స్వామివారికి సుప్రభాతసేవ,అభిషేకాలు చేశారు.భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు.

వాహన తనిఖీలు



వాహన తనిఖీలు చేస్తున్న ఎస్ఐ గంగరాజు

గజపతినగరం: మండల కేంద్రంలో స్థానిక ఎస్ఐ గంగరాజు పోలీస్ సిబ్బందితో కలిసి శనివారం వాహన తనిఖీలు నిర్వహించారు. వాహనాల పత్రాలు, లైసెన్స్‌లు పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై కఠినచర్యలు తప్పవ ని హెచ్చరించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని సూచించారు.

ఇసుక దుమారం

గుర్ల: మండలంలోని కోటగండ్రేడు, ఆనందపురం, పెద్దమజ్జిపేట గ్రామాల మధ్య చెలరేగిన ఇసుక దుమారంతో మూడు రోజులుగా ఈగ్రామాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. ఈమూడు గ్రామాలకు చెందిన కొంత మంది చంపావతి నదిలో నాటు బండ్లతో ఇసుక తరలించి లారీలకు అమ్మకాలు చేపడుతున్నారు. ఆనందపురం పరిధిలోకి కోటగండ్రేడు, పెదమజ్జిపేట గ్రామానికి చెందిన వారు వచ్చి ఇసుకను తరలించికుపోతుండంతో ఇరు గ్రామాలకు చెందిన వారి మధ్య తగాదా వచ్చింది. ఇసుక లోడ్ చేస్తున్న స్థలం తమ గ్రామానికి చెందినదని ఇరు గ్రామాల వారు ఘర్షణ పడ్డారు. రోజురోజుకూ ఘర్షణలు పెరుగుతుండడంతో ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియక ఆయా గ్రామా ల్లో మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చంపావతి నది నుంచి నాటుబళ్లతో ఇసుక తరలించడం నిలిపివేయాలని, రాత్రి సమయంలో లారీలు గ్రామాల్లోకి రాకుండా చేయడంతో పాటు నాటు బళ్లతో ఇసుక తరలించకుండా తగినచర్యలు తీసుకోవాలని మహిళలు కోరుతున్నారు.

చెత్తసేకరణ బుట్టల పంపిణీ



చెత్తసేకరణ బుట్టలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కడుబండి

కొత్తవలస: జగనన్న స్వచ్ఛసంకల్పంలో భాగంగా మండలానికి మంజూరైన 32 వేల డస్ట్ బిన్‌లను స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులకు ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు శనివారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజారోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. ప్రతీ ఇంటికి చెత్త సేకరణ బుట్టలను అందజేయాలని సూచించారు.ఎంపీడీఓ వై.పద్మజ, రాష్ట్ర కొప్పల వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడుబాబు, ఎంపీపీ నీలంశెట్టి గోపెమ్మ, జెడ్పీటీసీ నెక్కల శ్రీదేవి, పీఏసీఎస్ చైర్మన్ గొరపల్లి శివ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఒబ్బిన నాయుడు, జేసీఎస్ ఇన్‌చార్జ్ బొంతల వెంకటరమణ, మేజర్ పంచాయతీ సర్పంచ్ ఎం.ఎర్రయ్యరామస్వామి పాల్గొన్నారు.

డ్రాయింగ్ పోటీల్లో ద్వితీయస్థానం



ఇస్రో అధికారుల చేతుల మీదగా బహుమతి అందుకుంటున్న గాయత్రి

లక్కవరపుకోట: అంతర్ జిల్లాల డ్రాయింగ్ పోటీల్లో స్థానిక కేజీబీవీ విద్యార్థిని పి.గాయత్రి ద్వితీయ స్థానంలో నిలిచిందని ఎస్ఓ బలివాడ ప్రవీణ శనివారం తెలిపారు. విశాఖపట్నం జిల్లా తగరపువలస సమీపంలోని రఘు ఇంజినీరింగ్ కళాశాలలో వరల్డ్ స్పేస్ వీక్-2023 సంబరాల్లో భాగంగా ఈ పోటీలు నిర్వహించినట్లు ఆమె తెలిపారు. నాలుగు రోజుల పాటు నిర్వహించిన పోటీల్లో వివిధ పాఠశాలల నుంచి సుమారు 4వేల మంది విద్యార్థులు పాల్గొన్నారని చెప్పారు. గాయత్రిని పాఠశాల ఉపాధ్యాయినులు అభినందించారు.

ఆరోగ్య ఆంధ్రానే ధ్యేయం



వేపాడ: బల్లంకి శిబిరంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు



జామి: ఎం.కె.వలసలో శిబిరంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య



శృంగవరపుకోట: అలుగుబిల్లిలో వృద్ధుడికి హెల్త్ కార్డు అందజేస్తున్న ఎమ్మెల్సీ రఘురాజు



చీపురుపల్లిరూరల్: పర్లలోని వైద్యశిబిరంలో ఓ మహిళ మెడికల్ రిపోర్టును పరిశీలిస్తున్న డాక్టర్ బొత్స సందీప్‌బాబు



గంట్యాడ: నీలావతి గ్రామంలో వైద్యసేవలను పరిశీలిస్తున్న ఎంపీపీ హైమావతి



కొత్తవలస: ఉత్తరాపల్లిలో మహిళకు కళ్లద్దాలు అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు, వెలమ కార్పొరేషన్ చైర్మన్ నాయుడుబాబు



మెరకముడిదాం: ఇప్పలవలసలో నేత్రవైద్యశిబిరాన్ని సందర్శిస్తున్న డాక్టర్ బొత్స సందీప్‌బాబు



దత్తిరాజేరు: వంగరలో మాట్లాడుతున్న ఎంపీపీ గేదెల సింహాద్రిఅప్పలనాయుడు



లక్కవరపుకోట: మల్లివీడులోని శిబిరంలో వైద్య పరీక్షలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు



దత్తిరాజేరు: వైద్యపరీక్షలు చేయించుకునేందుకు వంగర గ్రామంలోని శిబిరానికి వచ్చిన ప్రజలు

రాష్ట్ర ప్రజలంతా సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలన్నదే సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని, అందులో భాగంగానే జగనన్న ఆరో గ్య సురక్ష కార్యక్రమానికి ఆయన శ్రీకారం చుట్టారని ప్రజాప్రతినిధులు అన్నారు. గజపతినగరం, ఎస్.కోట, చీపురుపల్లి నియోజకవర్గాల్లో ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు విజయవంతంగా కొనసాగుతున్నాయి. పలు గ్రామాల్లో శనివారం నిర్వహించిన శిబిరాలను గజపతినగరం, ఎస్.కోట ఎమ్మెల్యేలు బొత్స అప్పలనరస య్య, కడుబండి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడు బాబు, మంత్రి బొత్స సత్యనారాయణ తనయుడు డాక్టర్ సందీప్ బాబు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు సందర్శించారు. శిబిరాల్లో ఓపీ నమోదు, వైద్యులు అందిస్తున్న సేవలను పరిశీలించారు. అవసరమైన వారికి ఉచితంగా మందుల కిట్లు, కళ్లద్దాలు పంపిణీ చేశారు.

– సాక్షి నెట్‌వర్క్

పేదల ఇంట సంక్షేమ సంతోషం



మహిళకు పథకాల బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య

- 'గడప గడపకు మన ప్రభుత్వం'లో ఎమ్మెల్యే అప్పలనరసయ్య

మెంటాడ(గజపతినగరంరూరల్): ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అమలుచేస్తున్న సంక్షేమ పథకాల తో పేదల ఇంట సంతోషం నెలకొందని ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు. మండలంలోని మరుపల్లి గ్రామంలో రెండోరోజు శనివారం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహిం చారు. ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి నాలుగున్నరేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో సంక్షేమ పథకాల ద్వారా ప్రతీ కుటుంబానికి కలిగిన లబ్ధిని వివరిస్తూ బుక్‌లెట్‌లు అందజేశారు. ఏమైనా సమస్యలున్నాయా అని స్థానికులను అడిగి తెలుసుకున్నారు. గ్రామం మధ్యలో ప్రభుత్వ మద్యం దుకాణం ఉండ డంతో ఇబ్బందులు పడుతున్నామని, దుకాణాన్ని తొలగించాలని పలువురు మహిళలు ఎమ్మెల్యేను కోరారు. దీనికి ఆయన స్పందిస్తూ సంబంధిత అధికారులతో మాట్లాడి దుకాణాన్ని వేరే చోటుకి మార్చేందుకు ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ఏ ఇంట చూసినా సంక్షేమం వెల్లువిరిస్తోందని, లబ్ధిపొందని కుటుంబం ఒక్కటి కూడా లేదంటే అతిశయోక్తిగా ఉందన్నారు. గత ప్రభుత్వాల్లో ఎన్నడూ చూడని సంక్షేమం జగనన్న పాలనలో చూస్తున్నామని మహిళలు చెబుతుంటే ఆనందంగా ఉందన్నారు. గడిచిన నాలుగున్నరేళ్లుగా అర్హులైన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందించామని పేర్కొన్నారు.రాష్ట్ర అవుట్ సోర్సింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ రెడ్డి పద్మావతి, జెడ్పీ టీసీ గార తవుడు, మండల నాయకులు బెల్లాన త్రినాథరావు, బూడి వెంకటరావు, మండల సురేష్, కరణం ఆదినారాయణ, ఎంపీడీఓ కిశోర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయండి



బొండపల్లి: ఇళ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారి దుర్గాప్రసాద్

బొండపల్లి: జగనన్న లేఅవుట్లలో ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని మండల ప్రత్యేక అధికారి ఎస్.వి.కె.దుర్గాప్రసాద్ లబ్ధిదా రులకు సూచించారు. హౌసింగ్‌డేలో భాగంగా కనిమెరక గ్రామంలోని జగనన్న లేఅవుట్‌లో ఇళ్ల నిర్మాణాలను శనివారం ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా లబ్ధిదారులతో ఆయన మాట్లాడుతూ నిర్మాణాలకు ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారా లు అందిస్తోందని, పనులను త్వరగా పూర్తి చేసి సామూహిక గృహ ప్రవేశాలకు సిద్ధం కావాలని కోరారు. ఎంపీడీఓ వై.వి.రాజేంద్ర ప్రసాద్, హౌసింగ్ ఏఈఈ బి.వి.రమణరాజు, ఏపీఓ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.



వేపాడ: బల్లంకిలో నిర్మాణం పూర్తయిన ఇంటిని పరిశీలిస్తున్న అధికారులు

సకాలంలో బిల్లులు జమ

వేపాడ: జగనన్న లేఅవుట్లతో పాటు సొంత స్థలాల్లో ప్రభుత్వం మంజూరు చేసిన గృహాలను నిర్మించుకుంటున్న లబ్ధిదారులకు సకాలంలో బిల్లులు చెల్లిస్తున్నామని మండల ప్రత్యేకాధికారి లక్ష్మీనారాయణ తెలిపారు. మండలంలో బల్లంకి గ్రామంలో శనివారం హౌసింగ్ డే నిర్వహించారు. నిర్మాణాలు పూర్తయిను ఇళ్లను వివిధ దశల్లో ఉన్న ఇళ్లను ఆయన పరిశీలించారు. లబ్ధిదారులతో ఆయన మాట్లాడుతూ వివిధ దశల్లో ఉన్న ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఎంపీడీఓ కూర్మనాథ్ పట్నాయక్, తహసీల్దార్ ప్రసన్నకుమార్, ఏపీఓ శ్రీనివాసరావు, సచివాలయ ఇంజినీరింగ్ అసిసెంట్లు పాల్గొన్నారు.

గిరిజనులకు అండగా ప్రభుత్వం



చినదుంగాడలో మహిళలకు పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు

- గిరిజన గ్రామాల్లో 'గడప గడపకు మన ప్రభుత్వం'

వేపాడ: గిరిజనులకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని వీలుపర్తి సచి వాలయం పరిధిలోని గిరిజన గ్రామాలు చినదుంగాడ, పెదదుంగాడలో శనివారం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ప్రజల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పథకాలు అందుతున్నాయా లేదా ఏమైనా సమస్యలున్నాయా అని ఆరా తీశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరిజనులు ప్రతీ ఎన్నికల్లో జగనన్నకు అండగా నిలుస్తున్నారన్నారు. గిరిజనులు ఆర్థికంగా ఎదగాలన్న లక్ష్యంతో పోడు పట్టాలు ఇచ్చి రైతు భరోసా అందిస్తున్నామని చెప్పారు. వీలుపర్తి పంచాయతీ బొర్రవలసలో గతంలో అటవీ హక్కుల చట్టం కింద పట్టాలు అందించామన్నారు. ఎంపీపీ దొగ్గ సత్య వందుతు, ఏఎంసీ చైర్‌పర్సన్ మూకల కస్తూరి, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు నిరుజోగి వెంకటరావు, వైస్ ఎంపీపీ ఈశ్వరరావు, పంచాయతీరాజ్ జోనల్ కన్వీనర్ మెరపల సత్యనారాయణ, జేసీఎస్ కన్వీనర్ బోజంకి శ్రీను, మండల వ్యవసాయ కమిటీ చైర్మన్ సన్యాసినాయుడు, మండల వైఎస్సార్‌సీపీ యూత్ అధ్యక్షు డు ఉగ్గిన శ్రీను,నాయకులు గోకేడ సత్యం నాయుడు, రావాడ వెంకటరావు, అప్పల నాయుడు, జోజిబాబు, ఎంపీడీఓ కూర్మనాథ్ పటా్నయక్, పంచాయతీ కార్యదర్శి ధనలక్ష్మి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

'గడపగడప' నిధులతో అభివృద్ధి పనులు



సీసీరోడ్డు పనులకు పూజలు చేస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

చీపురుపల్లి: పట్టణంలోని రామాంజనేయకాలనీలో 'గడప గడపకు మన ప్రభుత్వం' నిధులు రూ.5 లక్షలతో సి మెంట్ రోడ్డు, కాలువ పనులకు ఎంపీపీ ఇప్పిలి వెంకటనరసమ్మ, జెడ్పీటీసీ వలిరెడ్డి శిరీష శనివారం భూమి పూజ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ' గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం పూర్తయిన సచివాలయాలకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రూ.20 లక్షలు చొప్పున కేటాయించారని చెప్పారు. ఈ నిధులతో గ్రామాల్లో మౌలికవసతులు కల్పిస్తున్నామని అన్నారు. జెడ్పీటీసీ వలిరెడ్డి శిరీష, మేజర్ పంచాయతీ సర్పంచ్ మంగళగిరి సుధారాణి, వైఎస్సార్‌సీపీ నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, బెల్లాన వంశీకృష్ణ, మంగళగిరి శ్రీను, కోరుకొండ దాలయ్య, ఇప్పిలి కృష్ణ పాల్గొన్నారు.

విద్యార్థులతో జలదూత్ కమిటీ



జలదూత్ కమిటీ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ

చీపురుపల్లి: మండలంలోని కర్లాం గ్రామ ఉన్నత పాఠశాల విద్యార్థులు తాగునీరు పరిరక్షణ, పారిశుద్ధ్య నిర్వహణ, పరిసరాల పరిశుభ్రత, తదితర అంశాలపై ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు నడుం బిగించారు. జలదూత్ పేరుతో 20 మంది విద్యార్థులు కమిటీగా ఏర్పడ్డారు. రాష్ట్రంలో తొలిసారి కర్లాంలోనే ఈ కమిటీ ఏర్పడినట్లు ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ గోవిందరావు చెప్పారు. ఆ కమిటీ ఆధ్వర్యంలో రక్షిత మంచినీటి విభాగం అధికారులు, సర్పంచ్ బాణాన భాగ్యలక్ష్మి, గ్రామ పెద్దలు బాణాన శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు శనివారం గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. డీఈ మాట్లాడుతూ గ్రామంలో నీటి వృథాను అరికట్టడం, పరిశుభ్రతపై చైతన్యం, విద్యార్థులు చేతులు శుభ్రం చేసుకోవడం తదితర అంశాలపై జలదూత్ కమిటీ ఎప్పటికప్పుడు చైతన్యం కలిగిస్తుందన్నారు. ఇలాంటి కమిటీ ఇంతవరకు రాష్ట్రంలో ఎక్కడా లేదన్నారు. ఏఈ రామకృష్ణ, డీపీఎంయూ సభ్యులు ఎం.రాఘవరావు, జి.విజయబాబు, బి.సుజాత, పంచాయతీ కార్యదర్శి రాంబాబు, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో తనిఖీలు

శృంగవరపుకోట: మండలంలోని కాపుసోంపురం గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు ఆకస్మిక తనిఖీలు చేశారు. విద్యార్థులతో మాట్లాడి మధ్యాహ్న భోజనాలపై ఆరా తీశారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఉపాధ్యాయులకు సూచించారు. సర్పంచ్ సుంకరి ఈశ్వరరావు, వార్డు మెంబర్ రాజ్యలక్ష్మి, సీతంనాయుడు, హరి తదితరులు ఆయన వెంట ఉన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రఘురాజు

సంక్షేమాన్ని వివరిద్దాం..
దుష్ప్రచారాన్ని తిప్పికొడదాం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య వేదికపై ఎమ్మెల్యే కడుబండి, ఎమ్మెల్సీ రఘురాజు

- వైఎస్సార్‌సీపీ సమావేశంలో ఎమ్మెల్యేలు శ్రీనివాసరావు, అప్పలనరసయ్య, ఎమ్మెల్సీ రఘురాజు

జామి: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఈ నాలుగున్నరేళ్లలో చేసిన సంక్షేమం,అభివృద్ధిని ఇంటింటికీ వివరించడంతో పాటు, టీడీపీ, ఎల్లో మీడియా ప్రభుత్వంపై చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొడదామని గజపతినగరం,ఎస్.కోట ఎమ్మెల్యేలు బొత్స అప్పలనరసయ్య, కడుబండి శ్రీనివాసరావు,ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. భీమసింగి గ్రామంలోని ముత్యాలమ్మ కల్యాణ మండపంలో మండల వైఎస్సార్‌సీపీ విస్తృతస్థాయి సమావేశం శనివారం నిర్వహించారు. ఈనెల11 నుంచి వచ్చే నెల 11వ తేదీ వరకు గ్రామాల్లో నిర్వహించనున్న 'ఎందుకు ఆంధ్రాకు జగనే కావాలి' కార్యక్రమంపై పార్టీ నేతలు, కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు, గృహసార థులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ మాట్లాడుతూ మండలస్థాయి నాయకులు రోజుకో గ్రామాన్ని సందర్శించాలని చెప్పారు. ఆ గ్రామ సచివాలయం పరిధిలో ప్రజలకు వివిధ పథకాల ద్వారా కలిగిన లబ్ధిని వివరిస్తూ బోర్డులు డిస్‌ప్లే చేయాలన్నారు. స్థానిక నాయకులు, గ్రామ పెద్దలతో కలిసి పార్టీ జెండాను ఎగురవేయాలని సూచించారు. ఆ రోజు రాత్రి స్థానిక నేతలు,గృహసారథులతో సహపంక్తి భోజనాలు చేసి గ్రామంలోనే బసచేయాలని పేర్కొన్నారు. మరుసటి రోజు ఉదయం గృహ సారథులు, వలంటీర్లు,సచివాలయ కన్వీనర్లతో కలిసి ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధిని వివరించి బుక్‌లెట్‌లు అందజేయా లన్నారు. 2014 ఎన్నికల్లో చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలను ప్రజలకు గుర్తు చేసి..అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిలో ఎన్ని అమలు చేశారో ప్రజలను అడిగి తెలుసుకోవాలని చెప్పారు. సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలు, వాటి అమలు తీరు, ప్రయోజనాల గురించి ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని సూచించారు. పైసా అవినీతికి తావు లేకుండా సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తున్నందు వల్లే మనందరికీ గౌరవం పెరిగిందనిఅన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో పేదప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడితే... టీడీపీ హయాంలో ఆ పార్టీ నాయకుల జీవితాలే మెరుగుపడ్డాయని అన్నారు. వైఎస్సార్‌సీపీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేసి, మళ్లీ జగనన్నను సీఎంగా చేసేందుకు అంతా కలిసి పనిచేద్దామని అన్నారు. ఎంపీపీ సబ్బవరపు అరుణ, జెడ్పీటీసీ గొర్లె సరయు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గొర్లె రవికుమార్, వైస్ ఎంపీపీలు గేదెల వెంకటరావు, ఎన్నింటి విజయలక్ష్మి, పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి కాకర్లపూడి సూరిబాబురాజు, జేసీఎస్ కన్వీనర్ సిరెడ్డి చందునాయుడు, డీసీసీబీ డైరెక్టర్ పాండ్రంకి సంజీవి, జిల్లా ప్రచారక్ విభాగపు అధ్యక్షుడు గుడివాడ రాజేశ్వరరావు, పలువురు సర్పంచ్‌లు,ఎంపీటీసీలు పాల్గొన్నారు.

భూసమస్యల పరిష్కారానికే రీసర్వే

వేపాడ: భూసమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం సమగ్ర భూరీసర్వే నిర్వహిస్తోందని, రైతులు సర్వే సిబ్బందికి సహకరించాలని డీసీసీబీ చైర్మన్ వేచలపు వెంకటచినరామునాయుడు కోరారు. తహసీల్దార్ ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో పెదగుడిపాల గ్రామంలో శనివారం గ్రామసభ నిర్వహించారు. సర్పంచ్ దేవి, ఉపసర్పంచ్ కండిపల్లిపెదనాయుడు, ఆర్ఐ రామలక్ష్మి పాల్గొన్నారు.

ఎంపీపీకి సన్మానం

వేపాడ: ఎంపీపీగా దొగ్గ సత్యవంతుడు రెండేళ్ల పదవీ కాలం పూర్తి చేసుకోవడంతో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆయనతో పాటు వైస్ ఎంపీపీ అడపా ఈశ్వరరావును ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు శనివారం సత్కరించారు. ఎంపీపీతో ఎమ్మెల్యే కేక్ కట్ చేయించారు. సోంపురం ఎంపీటీసీ సత్యనారాయణ, జేసీఎస్ కన్వీనర్ శ్రీనివాసరావు, ఎంపీడీఓ కూర్మనాథ్ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.



ఎంపీపీని సత్కరిస్తున్న ఎమ్మెల్యే కడుబండి

నాలుగున్నర తులాల బంగారం చోరీ

కొత్తవలస: దేశపాత్రునిపాలెం జంక్షన్ వద్ద పాలబూత్‌లో శనివారం చోరీ జరిగింది. గుర్తు తెలియని దుండగులు దుకాణంలోకి చొరబడి నాలుగున్నర తులాల బంగారం, రూ.18 వేల నగదు దోచుకుపోయారు. వివరాలిలా ఉన్నాయి.. కొత్తవలస -పెందుర్తి రోడ్డులోని దేశపాత్రునిపాలెం జంక్షన్ వద్ద అదే గ్రామానికి చెందిన నక్క అమ్మతల్లినాయుడు హెరిటేజ్ పాలబూత్ నిర్వహిస్తున్నాడు ఇంట్లో తలుపు సక్రమంగా లేకపోవడంతో నాలుగున్నర తులాల బంగారు ఆభరణాలు షాపులోని క్యాష్ కౌంటర్‌లో దాచుకున్నారు. మధ్యాహ్నం 3 గంటల సమయంలో అమ్మతల్లినాయుడు వృద్ధుడైన తన తండ్రిని షాపువద్ద ఉంచి,జంక్షన్‌కు పని నిమిత్తం వ చ్చారు. ఇదే అదునుగా దుండగులు షాపులోకి చొరబడి కౌంటర్‌లోని బంగారం, నగదు దోచుకుపోయారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కొత్తవలస పోలీసులు కేసు నమో దు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

కేసు నమోదు

కొత్తవలస: మండల కేంద్రంలోని జి.ఎస్ఎన్.రాజునగర్‌లోని ఓఅపార్ట్‌మెంట్‌లో వివాహిత కె.పద్మజ (32)శుక్రవారం ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఆమె భర్త రాజేష్, అత్తమామల వేధింపులే ఆమె ఆత్మహత్యకు కారణమని మృతురాలి అక్క అనుపమ శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఐ వి.చంద్రశేఖర్ కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు.